క్లుప్తంగా

సన్మానం



హాకీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులతో క్రీడాకారులు

హుజూరాబాద్: పట్టణంలోని హైస్కూల్ క్రీడా మైదానంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన హాకీ క్లబ్ అధ్యక్షుడు తోట రాజేంద్రప్రసాద్, కార్యదర్శి బొడిగె తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షుడు బండ శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, మాజీ సెక్రటరీ ఉమామహేశ్వర్, లారీ అసోసియేషన్ గౌరవ సలహాదారుడిగా ఎన్నికైన ఎండీ సజ్జుని ఆదివారం క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. హాకీ క్రీడకు అహర్నిశలు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు భూసార వెంకటేశ్వర్లు, వేముల రవికుమార్, ఆరెల్లి రమేష్, ఎండీ యూసుఫ్, సహాయ కార్యదర్శి సాదుల శ్యాం, సీహెచ్ రాజు, రాజేశ్, కె. రాజేష్, ఎస్ విక్రమ్, ఎం. విక్రమ్, సాంబరాజు, పరబ్రహ్మం హాకీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు

బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి..



నాగరాజును సన్మానిస్తున్న భాస్కర్, నాయకులు

గన్నేరువరం: కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గునుకులకొండాపూర్ గ్రామానికి చెందిన లింగంపల్లి నాగరాజు ఎన్నికవ్వడం గ్రామానికి గర్వకారణమని సీపీఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్ అన్నారు. ఆదివారం గ్రామస్తులతో కలిసి సన్మానించారు. భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. యువత నాగరాజును ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మోకు దెబ్బ రాష్ట్ర అధికార ప్రతినిధి జాగరీ శ్రీనివాస్‌గౌడ్, కరీంనగర్ డెయిరీ గ్రామ కార్యదర్శి న్యాలపట్ల శంకర్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు కొర్వి కొమురయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ హన్మాజిపల్లె కమిటీ



కార్యవర్గ సభ్యులతో సీపీఐ నాయకులు

గన్నేరువరం: సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశం హన్మాజిపల్లె గ్రామంలో ఆదివారం కార్మిక సంఘం నాయకుడు దాసరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పార్టీ మండల సహాయ కార్యదర్శి చొక్కాల శ్రీశైలం, నాయకులు కూన మల్లయ్య హాజరై గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ కార్యదర్శిగా పిప్పల కనకయ్య, సహాయ కార్యదర్శులుగా పారునంది బాబు, దాసరి ఐలయ్య, కోశాధికారిగా దాసరి అజయ్, కార్యవర్గసభ్యులుగా దురుముట్ల లక్ష్మణ్, పారునంది సుమన్ నియామకమయ్యారు. కార్యక్రమంలో దాసరి అంజయ్య, లక్ష్మణ్, మల్లేశం, వెంకటేష్, అమ్మిగల్ల సుమన్, సతీష్, రాములు, లక్ష్మన్, తమ్మనవేణి మల్లేశం, రాజయ్య, చిన్న అంజయ్య, రాజ్‌కుమార్, రమేష్ పాల్గొన్నారు.

నియామకం



ఉత్తర్వులు అందుకుంటున్న సమ్మయ్య

హుజూరాబాద్: జిల్లా కేంద్రంలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం సమావేశంలో మండలంలోని సిర్సపల్లి గ్రామానికి చెందిన తునికి సమ్మయ్య సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియామకమయ్యారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గజ్జెల కాంతం నియామక ఉత్తర్వులు అందించారు.

జిల్లా ప్రధాన కార్యదర్శిగా రవి

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం గ్రామానికి చెందిన బొజ్జ రవిని తెలంగాణ అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినట్టు రాష్ట్ర అధ్యక్షుడు కాంతం ప్రకటనలో తెలిపారు. మండల అధ్యక్షుడిగా పనిచేసిన సేవలను గుర్తించి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకం చేశామన్నారు.

పురస్కారం ప్రదానం



జమ్మికుంట: పట్టణంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చకుడు డింగరి హరికృష్ణమాచార్యస్వామి ఆదివారం చిన్న జియర్ స్వామి చేతుల మీదుగా విశేష పురస్కారం అందుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ ముక్క జితేంద్రగుప్తా, కమిటీసభ్యులు పుల్లూరి శ్రీనివాస్, శివనాగిని కిషన్, పుల్లూరి ప్రభాకర్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

సబ్సిడీ లేదాయే.. సమస్య తీరదాయే..

- రూ.వేలు ఖర్చు పెడుతూ అద్దెకు టార్పాలిన్లు
- ఆర్థికంగా నష్టపోతున్నామని రైతుల ఆవేదన
- ప్రభుత్వం స్పందించాలని కోరుతున్న అన్నదాతలు



హుజూరాబాద్ రైస్‌మిల్లుకు వచ్చిన ధాన్యం తడవకుండా కవర్ కప్పుతున్న రైతు

హుజూరాబాద్: ప్రభుత్వం సబ్సిడీపై టార్పాలిన్లు ఇవ్వడం లేదు. దీంతో రైతులు ఇబ్బందులు పడుతూ రూ.వేలు ఖర్చు పెడుతూ అద్దెకు తెచ్చుకుంటున్నారు. వరి కోతల సమయంలో ధాన్యాన్ని ఆరబెట్టేందుకు, అకాల వర్షాల నుంచి కాపాడుకోవడానికి అవస్థలు పడుతున్నారు. తప్పని పరిస్థితుల్లో రైతులు టార్పాలిన్లు అద్దెకు తెచ్చుకుంటున్నారు. గత ప్రభుత్వం 50 శాతం సబ్సిడీపై ఐదారేళ్ల క్రితం 8 ఫీట్ల పొడవు ఆరుఫీట్ల వెడల్పుతో మందం ఉన్న టార్పాలిన్‌లకు మార్కెట్లో రూ. 2,500 ఉండగా వ్యవసాయశాఖ తరఫున వాటిని రైతులకు సబ్సిడీపై అందజేసింది. దీంతో ధాన్యాన్ని ఆరబెట్టుకోవడానికి ఎంతో సౌలభ్యంగా ఉండేది. వాటి సరఫరా నిలిచిపోవడంతో రూ.వేలు ఖర్చు చేసి అద్దెకు తీసుకుంటూ నష్టపోతున్నామని రైతులు వాపోతున్నారు. వారం రోజులుగా ఈదురు గాలులు, అకాల వర్షాలతో టార్పాలిన్లు లేక కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం తడిసిపోయిందని రైతులు బోరున విలపిస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం కాంటా వేసే వరకు కనీసం ఇరవై రోజుల సమయం పడుతుంది. అద్దెకు తీసుకువచ్చిన టార్పాలిన్లకు రూ.రెండు నుంచి నాలుగు వేల వరకు అద్దె చెల్లించాల్సి వస్తుందంటున్నారు. మారుమూల గ్రామాల్లో సైతం టార్పాలిన్లు అద్దెకు లభిస్తున్నాయి. కానీ ప్రభుత్వం సబ్సిడీపై తమకు టార్పాలిన్లు అందజేయాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

అదనపు భారం



టార్పాలిన్లు అద్దెకు తెచ్చుకొని రూ.రెండున్నర నుంచి మూడు వేల వరకు అద్దె చెల్లించడం వల్ల అదనపు భారం పడుతోంది. ప్రభుత్వం సబ్సిడీపై టార్పాలిన్లు ఇస్తే అనువుగా ఉంటుంది.

– దేవిడి తిరుపతిరెడ్డి, రైతు, ధర్మరాజుపల్లి

ఆర్థికంగా నష్టపోతున్నాం



ధాన్యం తడవకుండా టార్పాలిన్లుగా ఉపయోగపడుతాయి. ప్రస్తుతం సబ్సిడీపై ఇవ్వటం లేదు. అద్దెకు తీసుకుంటే ఆర్థికంగా నష్టపోతున్నాం. మా బాధను ప్రభుత్వం అర్థం చేసుకొని టార్పాలిన్లు అందించాలి.

– కన్న రజిత, మహిళ రైతు, కాట్రపల్లి

అప్రమత్తంగా ఉండాలి



డివిజన్‌లోని రైతులు అకాల వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి. కవర్లు సిద్ధంగా ఉంచుకోవాలి. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలి. సబ్సిడీపై టార్పాలిన్లు వస్తే రైతులకు అందజేస్తాం.

– సునీత, ఏడీఏ, హుజూరాబాద్

కొనుగోళ్లు వేగవంతం చేయాలి



గంగాధర: కొనుగోళ్లు ప్రారంభిస్తున్న రజిత



ఇల్లందకుంట: మర్రివానిపల్లిలో ఏపీఎం రమాదేవి

గంగాధర: ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని గంగాధర మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జాగిరపు రజిత సూచించారు. మండలంలోని మంగపేట, చర్లపల్లి(ఎన్), కోట్లనర్సింహులపల్లి, నాగిరెడ్డిపూర్ గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను సహకార సంఘం అధ్యక్షుడు దూలం బాలగౌడ్‌తో కలిసి ఆదివారం ప్రారంభించారు. తేమశాతం వచ్చిన ధాన్యం వెంటవెంటనే తూకం వేసి మిల్లులకు తరలించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు పడకుండా తగిన సౌకర్యాలు కల్పించాలన్నారు. రైతులు పండించిన ధాన్యం దళారులకు అమ్మకుండా మద్దతు ధరకు అమ్ముకోవాలని సూచించారు. కార్యక్రమంలో వేముల భాస్కర్, తోట కరుణాకర్, పురమల్ల మనోహర్, బెజ్జంకి కల్యాణ్, పెంచాల చందు, దీకొండ మధు, శంకరయ్య, రామిడి రాజిరెడ్డి, తోట మల్లారెడ్డి, సంధ్య, దాతు అంజి, దోర్నాల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇల్లందకుంట: ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని ఏపీఎం రమాదేవి అన్నారు. మండలంలోని మర్రివానిపల్లి, గడ్డివానిపల్లి, టేకుర్తి గ్రామాలలో ఆదివారం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం దళారులకు అమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కళ్లె సత్యనారాయణరెడ్డి, డైరెక్టర్ వేముల జైపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ కల్లెం రాజిరెడ్డి, సంఘం అధ్యక్షురాలు శ్రీలత, అనూష, మమత,వివోలు సరోజన, అరుణ, సుజాత, సీసీలు జనార్దన్, రమేష్, సుమలత, రైతులు,హమాలీలు పాల్గొన్నారు.

ఆవాస విద్యాలయంలో ప్రవేశ పరీక్ష



ప్రవేశ పరీక్ష రాస్తున్న విద్యార్థులు

జమ్మికుంట: పట్టణంలోని శ్రీవిద్యారణ్య ఆవాస విద్యాలయంలో 2025–06 సంవత్సరం 4 నుంచి 10వ తరగతిలో చేరేందుకు విద్యార్థులకు ఆదివారం ప్రవేశ పరీక్ష నిర్వహించారు. అన్ని తరగతులకు కలిపి 536 మంది విద్యార్థులు హాజరయ్యారు. ప్రవేశ పరీక్షను ప్రిన్సిపల్ పొల్సాని సుధాకర్‌రావు, పాఠశాల అధ్యక్షుడు ముక్కా జితేందర్ గుప్తా, పాఠశాల సమితి అధ్యక్షుడు డా. చిట్టిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి చిదురాల భాస్కర్, తేళ్ల రాజమౌళి, మంజుల, జయంతి మాతాజీ, కమిటీ సభ్యులు, ప్రబంధకారిణి సభ్యులందరు పరిశీలించారు. ప్రవేశ పరీక్షకు ఎక్కువ సంఖ్యలో హాజరుకు పూర్వ విద్యార్థులు, పూర్వ ఆచార్యులకు ప్రత్యేక కృతజ్ఞతలను ప్రిన్సిపల్ తెలిపారు.

27న మోడల్ స్కూల్..

ఇల్లందకుంట: ఇల్లందకుంట(జమ్మికుంట) మండలంలో, టేకుర్తి మోడల్ స్కూల్‌లో 2025–26 విద్యా సంవత్సరంలో ప్రవేశానికి 27న పరీక్ష ఉంటుందని ప్రిన్సిపాల్ డి. ఐలయ్య ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఆరోతరగతిలో ప్రవేశాలకు ఉదయం పది గంటల నుంచి 12 గంటల వరకు, ఏడు నుంచి పదో తరగతిలో మిగిలిన సీట్ల భర్తీకి అదేరోజు మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పరీక్ష ఉంటుందని, విద్యార్థులు 21 నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని, గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని కోరారు.

ఘనంగా ఈస్టర్



గంగాధర: సందేశమిస్తున్న పాస్టర్



హుజూరాబాద్: రంగాపూర్ కల్వరి చర్చిలో కేక్ తినిపిస్తున్న పాస్టర్

హుజూరాబాద్: పట్టణంలోని సీఎస్ఐ చర్చిలో ఆదివారం ఈస్టర్ వేడుకలు నిర్వహించారు. ఏసు క్రీస్తు మరణాన్ని గెలిచి రావడాన్ని పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం చర్చి ఫాదర్ దైవ సందేశం వినిపించారు. మండలంలోని రంగాపూర్ గ్రామంలోని కల్వరి టెంపుల్ చర్చిలో ఈస్టర్ నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చర్చి పాస్టర్ డాక్టర్ నెల్సన్ మాట్లాడుతూ... ఏసు జీవితం అందరికీ ఆదర్శమని, ఆయన చూపిన బాటలో నడవాలన్నారు. అనంతరం క్రైస్తవ సోదరులతో కలిసి కేక్ కట్ చేసినంతరం అన్నదానం, దుస్తుల పంపిణీ చేపట్టారు.

జమ్మికుంట: మున్సిపల్ పరిధి మారుతినగర్‌లోని గెస్సమనే ప్రార్థన మందిరంలో కరుణపురం పాస్టర్ జోజి బ్రదర్ ఆధ్వర్యంలో ఈస్టర్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఏసుక్రీస్తు లోక పాపముల నిమిత్తం శిలువ వేయబడి మూడు రోజులకు తిరిగివచ్చాడని, లోక రక్షకుడు ఏసుక్రీస్తుకు మరణం లేదన్నారు. చర్చిపెద్దలు భద్రయ్య, కొండయ్య, రామనాథం, సారయ్య, రమేష్, కుమార్, సమ్మయ్య, పెద్దమల్లయ్య, సతీష్, మొగిలి, రాజేందర్ పాల్గొన్నారు.

గంగాధర: మండల కేంద్రంలోని గాడ్‌గిఫ్ట్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఈస్టర్ వేడుకలు నిర్వహించారు. మినిస్ట్రీస్ అధ్యక్షుడు ప్యాట యాది ప్రకాశ్ మాట్లాడుతూ.. ప్రపంచంలో మరణించిన తర్వాత ఎవ్వరూ తిరిగి రాలేదని, మూడో రోజున తిరిగి వచ్చింది ఏసు మాత్రమే అని అన్నారు.



హుజూరాబాద్ సీఎస్ఐ చర్చిలో ప్రార్థనలు



జమ్మికుంటలో...



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె స్వామి

పార్టీ బలోపేతానికి సభలు

చిగురుమామిడి: మండలంలోని గ్రామాల్లో సీపీఐ బలోపేతానికి సభలు నిర్వహిస్తున్నామని పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు, మాజీ జెడ్పీటీసీ అందె స్వామి, మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి తెలిపారు. మండలంలోని లంబాడిపల్లి గ్రామంలో సీపీఐ గ్రామశాఖ సభ నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఇందుర్తి గ్రామకార్యదర్శిగా ఎండీ ఉస్మాన్‌పాషా, గాగిరెడ్డిపల్లి కార్యదర్శిగా మంద ఎల్లయ్య, ఓగులాపూర్ కార్యదర్శిగా ఇల్లందుల రాజయ్య, రేకొండ, చిన్నముల్కనూర్, సుందరగిరి గ్రామ కార్యదర్శులుగా బోయిని వల్లభాయ్‌పటేల్, పైడిపెల్లి వెంకటేశ్, ఎలగందుల రాజు ఎన్నికయ్యారని తెలిపారు. రామంచ, ముదిమాణిక్యం, లంబాడిపల్లి గ్రామ కార్యదర్శులుగా కాత మల్లయ్య, కాదాసు మోహన్, కయ్యం తిరుపతి, పెద్దమ్మపల్లె కార్యదర్శిగా నీల వెంకన్న ఎన్నికయ్యారని, ఏడు గ్రామాల్లో ఎన్నిక కావాల్సి ఉందన్నారు. ఈ నెల చివరిలో సభలు నిర్వహించి పూర్తి చేస్తామన్నారు.

నగర అభివృద్ధికి సుడా నిధులు



విద్యారణ్యపురిలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న సుడా చైర్మన్ నరేందర్‌రెడ్డి

కరీంనగర్‌కార్పొరేషన్: ప్రజల డిమాండ్‌కు అనుగుణంగా నగరంలో వివిధ అభివృద్ధి పనులకు సుడా నిధులు కేటాయిస్తున్నట్లు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం నగరపాలకసంస్థ రెండవ డివిజన్ పరిధిలోని విద్యారణ్యపురిలో రూ.15 లక్షల సుడా నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపనచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యారణ్యపురిలోని రోడ్ నంబర్ 3లో మట్టిరోడ్డుతో గుంతలు ఏర్పడి స్థానికులు ఇబ్బంది పడుతున్నారన్నారు. కాలనీలో రోడ్డు నిర్మాణం అవసరమని స్థానిక మాజీ కార్పొరేటర్ కాశెట్టి లావణ్య శ్రీనివాస్ కోరిన మేరకు సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.

రైతుకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

కరీంనగర్‌రూరల్: కాంగ్రెస్ ప్రభుత్వం సన్నాలకు రూ.500 బోనస్ చెల్లించి రైతులకు అండగా నిలుస్తోందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం కరీంనగర్ సొసైటీ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్‌యార్డు, తీగలగుట్టపల్లి, ఐకేపీ ఆధ్వర్యంలో దుబ్బపల్లి, చామనపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసి చూపించారని, రైతు భరోసా చెల్లిస్తున్నట్లు తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వహయాంలో క్వింటాల్‌కు 5కిలోల నుంచి 10 కిలోల తరుగు పేరిట దోచుకున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమాల్లో సొసైటీ చైర్మన్ పెండ్యాల శ్యాంసుందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ బీరం ఆంజనేయులు, డైరెక్టర్లు మూల రవీందర్‌రెడ్డి, సాయిల్ల మహేందర్, మాజీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పురుమల్ల శ్రీనివాస్, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, అనిల్, వేణు, ప్రశాంత్‌రెడ్డి, దీకొండ శంకరయ్య, గంగయ్య, జగ్గాని కనుకయ్య, బుర్ర గంగయ్య, కీర్తికుమార్, దిలీప్ పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు ప్రభుత్వమే జీతాలు చెల్లించాలి



మాట్లాడుతున్న కొప్పుల శంకర్, నాయకులు

హుజూరాబాద్: సీఐటీయూ జిల్లా కార్యాలయంలో 30న నిర్వహించే గ్రామ పంచాయతీ కార్మికుల జిల్లా స్థాయి విస్తృత సదస్సును విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ కోరారు. ఆదివారం పట్టణంలోని హమాలీ యూనియన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఇచ్చిన మాట ప్రకారం పంచాయతీ కార్మికులందరికీ ప్రభుత్వమే జీతాలు చెల్లించాలన్నారు. పెండింగ్ చెల్లించడంతోపాటు కనీస వేతనం, ఉద్యోగ భద్రత, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. సమావేశంలో నాయకులు రవీందర్‌రావు, కాశిపాక శంకర్, మహంకాళి కొమరయ్య, ఎలుకపల్లి సారయ్య, వడ్లూరి లక్ష్మీనారాయణ, కొత్తూరు మల్లయ్య, బండ సమ్మయ్య, గుగ్గిల రాములు, ఉమ్మడి శ్రీకాంత్, గరిగంటి రవి తదితరులు పాల్గొన్నారు.

కుంటుపడుతున్న అభివృద్ధి

వీణవంక: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు అప్పని హరీశ్ వర్మ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం మాట్లాడారు. అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలను తుంగలో తొక్కిందని ఆరోపించారు. కొత్త రేషన్‌కార్డులు మంజూరు, కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శమన్నారు. రైతుల గోస ప్రభుత్వానికి తగులుతుందన్నారు.

2,881 దరఖాస్తులు

శంకరపట్నం: రాజీవ్ యువ వికాసానికి మండలంలో 2,881మంది దరఖాస్తు చేసుకున్నారని ఎంపీడీవో కృష్ణప్రసాద్ తెలిపారు. 1500 మంది కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించారని, మిగతావారు త్వరగా ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తులు అందించాలని సూచించారు.

చెక్కు అందజేత

వీణవంక: మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన గొస్కుల కుమార్ ఇటీవల ప్రమాదవశాత్తు వాగులో పడి మృతి చెందాడు. ఎస్‌బీఐ బ్యాంకు నుంచి రూ. రెండు లక్షల యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ చెక్కు మంజూరు కాగా మృతుడి భార్య స్వప్నకు బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్ చెక్కు అందజేశారు. కార్యక్రమంలో కిరణ్‌రెడ్డి, రాహుల్, అవినాశ్, హేమంత్, శ్రీనివాస్, వేణు, శ్రీకాంత్ ఉన్నారు.

ప్రజాపాలనతోనే సంక్షేమం

సైదాపూర్: ప్రజాపాలనతోనే అన్నివర్గాల సంక్షేమం సాధ్యమవుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, ఏఎంసీ చైర్మన్ దొంత సుధాకర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వేల ఉద్యోగ నియామకాలు చేపట్టిందన్నారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు నిరంతర ప్రక్రియ, వచ్చే నాలుగేళ్లలో అన్ని గ్రామాలకు ఇళ్లు మంజూరవుతాయన్నారు.

స్థలం పరిశీలన



స్థలం పరిశీలిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ మహేశ్

చొప్పదండి: వ్యవసాయ మార్కెట్ యార్డును ఆనుకొని ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ స్థలాన్ని రైతులకు అనుకూలంగా ప్రస్తుత సీజన్‌లో కల్లాలకు ఉపయోగిస్తామని ఏఎంసీ చైర్మన్ కొత్తూరి మహేశ్ తెలిపారు. స్థలాన్ని కొండగట్టు ఉత్సవ సమితి చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డితో కలిసి పరిశీలించారు. వ్యవసాయ మార్కెట్ స్థలం సరిపోకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారనే విషయాన్ని మహేశ్ ఎమ్మెల్యే సత్యం, కలెక్టర్ సమేలా సత్పతి దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం రైతులకు అనుకూలంగా ఉపయోగించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ రాజేందర్, పీఏసీఎస్ సీఈవో తిరుపతిరెడ్డి, చందు, పెరుమాండ్ల గంగయ్యగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

‘మోడల్ నీట్’ నిర్వహించడం అభినందనీయం

కరీంనగర్: భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మోడల్ నీట్ పరీక్ష నిర్వహించడం అభినందనీయమని శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేశ్‌రెడ్డి అన్నారు. ఆదివారం నగరంలోని క్రిస్టియన్‌కాలనీలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మోడల్ నీట్ పరీక్ష ప్రశ్నాపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. విద్యార్థులు రాబోయే నీట్ పరీక్షలు మంచి ప్రతిభ సాధించేలా ఈ మోడల్ నీట్ పరీక్ష ఉపయోగపడుతుందని అన్నారు. అనుకున్న లక్ష్యాలు చేరుకునేలా విద్యార్థులు ముందుకు నడవాలని సూచించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అరవింద్, జిల్లా సహాయ కార్యదర్శి ఆకాశ్, జిల్లా కమిటీ సభ్యులు సందేశ్, అక్షయ్, సన్నీ పాల్గొన్నారు.

మల్లన్న పట్నాలు

మానకొండూర్: లలితాపూర్‌లోని మల్లికార్జునస్వామి ఆలయం వద్ద యాదవ సంఘం ఆధ్వర్యంలో ఒగ్గు పూజారులు పెద్దపట్నం వేశారు. స్వామివారి చరిత్రను కథ రూపంలో చెప్పారు. భక్తులు మొక్కులు చెల్లించుకొని బోనాలు సమర్పించారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందగిరి రవీంద్రాచారి, మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు, ఉపాధ్యక్షుడు తిరుమల్ రెడ్డి, యాదవ సంఘం అధ్యక్షుడు నల్లంగి ఐలయ్య, తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు.

తూకంలో మోసాలకు పాల్పడితే చర్యలు

తూకంలో మోసాలకు పాల్పడితే చర్యలు తప్పవని ఎమ్మెల్యే అన్నారు. మండలంలోని జగ్గయ్యపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. దళారులకు ధాన్యం విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో రవీంద్రాచారి, డి. శ్రీనివాస్‌రెడ్డి, తిరుమల్‌రెడ్డి, వందన, శ్రీనివాస్, రామాంజనేయులు, రాజయ్య, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



చదువు చెప్పిన లెక్చరర్స్‌తో 2004-07 డిగ్రీ విద్యార్థులు



టీచర్లతో 1993-94 పదో తరగతి విద్యార్థులు

జమ్మికుంట: పట్టణంలోని చాణిక్య డిగ్రీ, పీజీ కళాశాల 2004–07 బీఎస్సీ (బీజెడ్‌సీ) విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ చదువుకున్న రోజుల నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కరస్పాండెంట్ రవీందర్, డైరెక్టర్ ప్రభాకర్, అకాడమిక్ డైరెక్టర్ శ్రీనివాస్, విజేందర్‌రెడ్డి, అధ్యాపకులు తిరుపతిరెడ్డి, భిక్షం, గందె ప్రవీణ్‌కుమార్, మధుసూదన్, శ్రీనివాస్, శివ, పూర్వ విద్యార్థులు బాలకృష్ణ, శంకర్, స్రవంతి, భార్గవి విద్యార్థులు పాల్గొన్నారు

హుజూరాబాద్: మండలంలోని చెల్పూర్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల 1993–94 పదో తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. అనంతరం తరగతి గదులు, పాఠశాల పరిసరాలను చూస్తూ చదువుకున్న రోజులనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు.